


# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 29-05-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 215 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## మహానాడు కాదు.. ఏడుపునాడు..

### నరసరావుపేట సభలో మంత్రులు







పల్నాడు జిల్లా: వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ 'సామాజిక న్యాయభేరి' బస్సు యాత్ర శనివారం.. పల్నాడు జిల్లాలో అడుగుపెట్టింది. నరసరావుపేటలో నిర్వహించిన సామాజిక న్యాయభేరి భారీ బహిరంగ సభలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ మంత్రులు పాల్గొన్నారు.

**బస్సు యాత్రకు ప్రతిచోటా ప్రజలు నీరాజనాలు: మంత్రి అంబటి**

టీడీపీ మహానాడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వ్యతిరేకమని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేసింది సీఎం జగన్ మాత్రమేనన్నారు. బడుగు, బలహీన వర్గాల పక్షపాతి సీఎం జగన్. బస్సు యాత్రకు ప్రతిచోటా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్‌సీపీనే. చంద్రబాబుకు ఎల్లో మీడియా ఎంత బాకా ఊదినా లాభం లేదు. టీడీపీది మహానాడు కాదు.. ఏడుపునాడు మాత్రమేనని" మంత్రి అంబటి ఎద్దేవా చేశారు.

**చంద్రబాబు కుయుక్తులను నమ్మొద్దు: మంత్రి మేరుగ**

రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. టీడీపీ హయాంలో బడుగు, బలహీన వర్గాలకు ఎన్నడైనా సాయం చేశారా అని మంత్రి ప్రశ్నించారు. టీడీపీ హయాంలో దళితులపై దాడులు చేశారన్నారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని చంద్రబాబు చూస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు. రాష్ట్రంలో సీఎం జగన్ నాయకత్వంలో సుపరిపాలన జరుగుతోందన్నారు. సామాజిక విప్లవం తెచ్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. చంద్రబాబు కుయుక్తులను నమ్మొద్దని ప్రజలకు మంత్రి మేరుగ నాగార్జున విజ్ఞప్తి చేశారు.

**సింగిల్‌గా వస్తాం.. విజయ ఢంకా మోగిస్తాం: అంజాద్ బాషా**

అణగారిన వర్గాలకు పూర్తిస్థాయి న్యాయం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని మంత్రి

తరువాయి 2లో..

## "క్విట్ జగన్ - సేవ్ ఆంధ్రప్రదేశ్"

- పోలీసులు వాహనాలను అడ్డుకోవడమే కాదు.. కారు టైర్లలో గాలి తీశారు.
- శక్తి తెలుగు సైన్యానికి ఉంది. ప్రజలకోసం పోరాడుతాం.
- సోషల్ మీడియా ద్వారా వైకాపా అరాచకాలు ఎండగట్టాలి..
- జగన్‌ను ఇంటికి పంపాలని ప్రజలు ఉత్సాహంగా ఉన్నారు

- తెదేపా అధినేత చంద్రబాబునాయుడు



ఒంగోలు: సీఎం జగన్‌ను త్వరగా ఇంటికి పంపాలనే ఉత్సాహం రాష్ట్ర ప్రజల్లో కనిపిస్తోందని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. మహానాడు వేదికగా నిర్వహించిన తెదేపా బహిరంగ సభలో వైకాపా ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. అంచనాలకు మించి హాజరైన తెదేపా శ్రేణులను ఉద్దేశించి రెట్టించిన ఉత్సాహంతో ప్రసంగించారు.

**ఈరోజు జగన్‌కు నిద్రరాదు..**

"క్విట్ జగన్ - సేవ్ ఆంధ్రప్రదేశ్ అని 5కోట్ల మంది ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలు ముందుకు వచ్చారు. రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని భావిస్తున్నారు. ప్రజలు సభకు రాకుండా అడ్డుకోవాలని చూశారు. పోలీసులు

తరువాయి 2లో..

## తెలుగు ప్రజల పౌరుషం నందమూరి తారక రామారావు

- తెదేపా అధినేత చంద్రబాబునాయుడు



ఒంగోలు: తెలుగు ప్రజల పౌరుషం నందమూరి తారక రామారావు అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఒంగోలులోని అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన చంద్రబాబు నివాళులు అర్పించారు. అంతకముందు ఆయన భారీ వాహన ర్యాలీతో అక్కడికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి.. అనంతరం చంద్రబాబు

తరువాయి 2లో..

## ఎన్టీఆర్ కు 27 ఏళ్ల క్రితమే

## నూరేళ్లూ నిండేలా చేసిన చంద్రబాబు

- మహానాడులో తొడలు కొట్టిస్తూ, బూతులు మాట్లాడిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న ఉన్మాది చంద్రబాబు
- మహానాడును డ్రామా కంపెనీగా మార్చేసిన తండ్రీకొడుకులు
- సామాజిక న్యాయ భేరి యాత్రకు ఉప్పెనలా తరలివస్తున్న జనం
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): వందో పుట్టినరోజు జరుపుకోవాల్సిన తారక రాముడికి ఊహించని విధంగా వెన్నుపోటు పొడిచి,27 ఏళ్ల క్రితమే నూరేళ్ళూ నిండేలా చేసి, దండ వేసిన వేసిన చంద్రబాబు, ఇప్పుడు ఆయన వందో పుట్టిన రోజు సందర్భంగా దొంగ నమస్కారం పెడుతుండడం చూసి తెలుగు జాతి యావత్తూ ఛీ ఛీ అంటోందని, రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. మహానాడు పేరుతో పెయిడ్ ఆర్టిస్టుల చేత తొడలు కొట్టిస్తూ, వెక్కి వెక్కి ఏడుస్తున్నట్టు నటిస్తూ కామెడీ పండిస్తున్న నాయుడు బాబుకు, టీడీపీకి జనం 2024 లో తప్పక తొడపాశం పెడతారని,మగవాళ్లతో పాటు మహిళలతోనూ బూతులు మాట్లాడిస్తూ ఉన్మాది చంద్రబాబు పైశాచిక ఆనందం పొందుతున్నాడని అన్నారు. తండ్రి కొడుకులు ఇద్దరూ కలిసి మహానాడుకు డ్రామా కంపెనీగా మార్చేశారని, ఊరు పేరు లేని కిరాయి వ్యక్తులతో అసభ్యకర వ్యాఖ్యలు చేయించే స్థాయికి దిగజారిపోయారని మండిపడ్డారు. చంద్రబాబు ఎప్పటికీ ఈ బలహీనత నుంచి బయటపడలేడని, తనను తోపు, గడ్డిమోపు అని పొగిడితే పరవశించిపోతాడని అన్నారు. చిత్తుగా ఓడించి కాంతి సంవత్సరాల దూరం తరిమికొట్టినా బాబుకు బుద్ధిరాలేదని, పతనమైన వ్యక్తులు విచక్షణ కోల్పోయి ఉన్మాదుల్లా మారుతారనడానికి చంద్రబాబు ఉదాహరణని అన్నారు. వైఎస్సార్ సీపీ చేపట్టిన 'సామాజిక న్యాయ భేరి' బస్సు యాత్రకు జనం ఉప్పెనలా తరలి వచ్చి మద్దత్తు తెలియజేస్తున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సీఎం జగన్ చేసిన, చేస్తున్న సామాజిక న్యాయాన్ని ఆయా వర్గాల వారు గుర్తించి, 'సామాజిక న్యాయ భేరి'ని అడుగడుగునా ఆత్మీయ స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.

## తెదేపాకు 160 సీట్లు ఖాయం

### రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



"2019లో తెలిసో, తెలియకో ప్రజలు తప్పు చేశారు. చంద్రబాబును ఓడించటం ప్రజలు చేసిన తప్పు. రూ.లక్షల కోట్లు దోపిడీ చేసిన వ్యక్తికి ఓటు వేసి గెలిపించారు. ఈ మూడేళ్లలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. మళ్లీ రాష్ట్రం గాడిలో పడాలంటే అంత ఈజీ కాదు. మళ్లీ చంద్రబాబును గెలిపిస్తేనే.. రాష్ట్రం గాడిన పడుతుంది. హత్యలు చేసిన వైకాపా నేతలు

తరువాయి 2లో..




## తెలుగుగడ్డపై జన్మించిన విశిష్ట వ్యక్తుల్లో ఎన్టీఆర్ ఒకరు

### జనసేన అధినేత పవన్‌కల్యాణ్



అమరావతి: తెదేపా వ్యవస్థాపకుడు, దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నివాళులు అర్పించారు. "అభ్యుదయవాది ఎన్టీఆర్‌కు నివాళులు. గొప్ప వ్యక్తి జయంతి సందర్భంగా నమస్కరిస్తున్నా. తెలుగుగడ్డపై జన్మించిన విశిష్ట వ్యక్తుల్లో ఎన్టీఆర్ ఒకరు. తెలుగు భాషపై ఎన్టీఆర్‌కు ఉన్న మక్కువ, పట్టు నన్నెంతగానో ఆకట్టుకునేది" అని పవన్ అన్నారు.

## అమలాపురం అల్లర్ల కేసు : మరో 25 మంది అరెస్ట్

కోనసీమ జిల్లా: అమలాపురంలో అల్లర్లకు పాల్పడిన మరో 25 మందిని అరెస్ట్ చేసినట్లు డీఐజీ పాలరాజు వెల్లడించారు. 20 వాట్సాప్ గ్రూప్‌లను పరిశీలిస్తున్నామని, 350కి పైగా సీసీ ఫుటేజ్‌లను విశ్లేషిస్తున్నామని డీఐజీ తెలిపారు. మరిన్ని అరెస్టులు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

అమలాపురంలో అల్లర్లు, విధ్వంసం కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సాగిన విధ్వంసకాండ కుట్ర వెనుక సూత్రధారులు, దాడుల్లో పాత్రధారులను అరెస్టు చేస్తున్నారు. ఇప్పటికే వీడియో క్లిప్పింగులు, సోషల్ మీడియా పోస్టులు, కాల్ డేటా, సీసీ టీవీ ఫుటేజ్‌ల ఆధారంగా కీలక ఆధారాలు సేకరించిన పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేశారు. వీడియో క్లిప్పింగుల ఆధారంగా 70 మందికిపైగా నిందితులను గుర్తించారు.

# కారణజన్ముడు తారక రాముడు

**- విశాఖలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు**





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం ఆర్కే బీచ్ నందుగల స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ మాస్టారు, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు దాసరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు తొట్టెంపూడి హర్షవర్ధన ప్రసాద్, నాయకులు కార్యకర్తలు పూల మాల అలంకరణ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ మాస్టారు మాట్లాడుతూ కారణజన్ముడు తారకరాముని స్మరించుకుంటూ ఎన్ టి ఆర్ శతజయంతి ఉత్సవాల ప్రారంభ శుభాకాంక్షలు తెలిపారు, పల్లెల్లో పాతుకుపోయిన పటేల్ పట్వారీ వ్యవస్థను ఒక్క కలంపోటుతో రద్దు చేసిన ఘనత ఎన్టీఆర్ దేనని అన్నారు. జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు దాసరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాలూకాల స్థానంలో మండలాలను ఏర్పాటు చేసి... ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు చేర్చిన చరిత్ర ! అన్న ఎన్టీఆర్ దీనని అన్నారు. పాలనలో తిరుగులేని సంస్కరణలు చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ నని గుర్తు చేసారు.నేడు మనం చూస్తున్న మండలాలు ఎన్టీఆర్ ఆలోచనల్లోంచి ఏర్పడినవే.. మండల, జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ల ఎన్నికల్లో తొలిసారి రిజర్వేషన్లను ప్రవేశపెట్టారని ఆయనను కొనియాడారు.సీనియర్ నాయకులు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు తొట్టెంపూడి హర్షవర్ధన ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమానికి సారథిగా నిలిచి పార్టీ పెట్టడం ఒక చరిత్ర ! పాలన... ఒక ఘన చరిత్ర! మండల వ్యవస్థతో ప్రజలకు చేరువైన ప్రభుత్వం.. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దుతో సంచలనం పేదలకు కూడు.. గూడు.. గుడ్డ..రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు.. పక్కా ఇళ్లు ప్రారంభించింది ఎన్టీఆర్ దీనని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ మాస్టారు, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు దాసరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు తొట్టెంపూడి హర్షవర్ధన ప్రసాద్ నొల్లి నూక రత్నం,నక్క కనకరాజు,ఎర్నాగుల జగదీష్,షేక్ జఫ్ రూల్లా,నడిగట్ల శంకర్రావు, కొల్లి రమేష్, 28 వ వార్డు నాయకులు సన్యాసిరావు, నున్నం బాలాజీ, పల్లా మధు, కృష్ణ, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు,

## సామాజిక న్యాయ భేరి బస్సు యాత్రలో గిరిజన ప్రజా ప్రతినిధులు



తాడేపల్లిగూడెం (విజయభాను న్యూస్) : మూడవ రోజు,పశ్చిమ గోదావరి జిల్లా,తాడేపల్లి గూడెం నుండి ప్రారంభమైన సామాజిక న్యాయ భేరి బస్సు యాత్రలో గిరిజన ప్రజా ప్రతినిధులు గిరిజన సహకార సంస్థ చైర్పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి , పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి , అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, వైజాగ్ జిల్లాపరిషత్ చైర్ పర్సన్ సుభద్ర, ట్రైకార్ చైర్మన్ బుల్లి బాబు.

## జూన్ 5నుంచి భీమిలి పరిధిలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధం

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని జూన్ 5 నుంచి భీమిలీ జోన్ పరిధిలో ఉన్న ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించాలనీ జోనల్ కమీషనర్ ఎస్. వెంకట రమణ తెలిపారు. ఆరోజు నుంచి ఒక్కసారి వినియోగించి పడ వేసే ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించనున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ కవర్లు బదులుగా క్లాత్ బ్లాగులను ,ప్లాస్టిక్ గ్లాసులు బదులుగా స్టీల్ గ్లాసులను ఉపయోగించాలని కోరారు. ఎట్టిపరిస్థితుల్లోనూ జూన్ 5నుంచి ప్లాస్టిక్ అమ్మిన,కొన్న వినియోగించిన వారిపై భారీ జరిమానా విధించి వ్యాపారుల లైసెన్స్ రద్దు చేయనున్నట్లు హెచ్చరించారు. అంతేకాకుండా జివిఎంసి కమీషనర్ ఆదేశాలు మేరకు ఇప్పటి నుంచి ప్రతీరోజు భీమిలి జోన్ పరిధిలో సిబ్బంది ద్వారా ప్లాస్టిక్ నిషేధం కొరకు అవగాహన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించి భీమిలి ప్రాంతంను ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేవిధంగా సహకరించాలనీ ఆయన కోరారు.

# రానున్న కాలం కమ్యూనిస్టులకు అనుకూలమైనది

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుగుబెల్లి రాజేశ్వరరావు**




పొందూరు(విజయభాను న్యూస్) : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పొందూరు మండల మహాసభ ఈరోజు మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో గురుగుబెల్లి మన్మధరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేశ్వరరావు మాట్లాడుతూ నేడు ప్రపంచమంతా కమ్యూనిజం వైపే చూస్తోందని, అలాగే మన దేశంలో కూడా రానున్న కాలం కమ్యూనిస్ట్ లకు అనుకూలమైనదని అన్నారు.దేశంలో నూరు శాతం సంపద సృష్టించబడుతుంటే 92 శాతం ఎనిమిది మంది చేతుల్లో మూలుగుతుందని మిగిలిన ఎనిమిది శాతం 92 మంది అనుభవిస్తున్నారని, ఈ తారతమ్యం ఇంకా ఇంకా పెరుగుతుందని, ఇది నశించాలని, దేశంలో సృష్టించబడుతున్న సంపద దేశంలోని ప్రజలందరికీ ఒకే మోతాదులో చేరాలని అన్నారు. అది జరగాలంటే కమ్యూనిస్టు పాలన రావాలని అప్పుడే సమసమాజ స్థాపన జరుగుతుంది అన్నారు. ప్రజలు ఈ పాలకులు మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే విధానం గ్రహించాలని ప్రజాస్వామ్యంలో మంచి సేవకుడిని మాత్రమే ఎంచుకోవాలని అన్నారు. అంతేగాని మభ్యపెట్టి జరగని హామీలు మేనిఫెస్టోలో పెట్టి ప్రజలను మోసం చేసే నాయకులకు బుద్ధి చెప్పాలని ప్రజలను పిలుపునిచ్చారు. నేటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ప్రజావ్యతిరేక పాలన చేస్తున్నాయని, ఈ ప్రభుత్వాలకు రానున్న ఎన్నికలలో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. కార్యదర్శిగా : గురుగుబెల్లి మన్మధరావు సహాయ కార్యదర్శిగా : సత్యన్నారాయణ, కొల్లి గణేష్కార్యవర్గ సభ్యులుగా కొల్లి గోవింద, మీసాల ఈశ్వరరావు,కొల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాకు 160 సీట్లు ఖాయం

అమలాపురంలో అల్లర్లు సృష్టించారు. మూడేళ్లుగా తెదేపా కార్యకర్తలు బయటకు రావాలంటే, నాయకులు మాట్లాడాలంటే భయపడ్డారు. మహానాడు ప్రభంజనం చూస్తుంటే... వచ్చే ఎన్నికల్లో తెదేపా 160 స్థానాల్లో విజయం సాధిస్తుంది. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు'' అని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# మహానాడు కాదు.. ఏడుపునాడు..

అంజాద్ బాషా అన్నారు. కేబినెట్‌లో 74 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అవకాశం కల్పించారన్నారు. ప్రతి సంక్షేమ పథకంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు పెద్దపీట వేశారన్నారు. టీడీపీ హయాంలో డ్వాక్రా మహిళలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో సింగిల్‌గా వస్తాం.. విజయ ఢంకా మోగిస్తామని అంజాద్ బాషా అన్నారు.

**జగనన్న ముద్దు.. బాబు అస్సలు వద్దు: మంత్రి వేణుగోపాలకృష్ణ**

సామాజిక న్యాయభేరితో చంద్రబాబు కర్ణభేరి పగిలిపోయిందని మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. సామాజిక విప్లవకారుడిగా సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. పాలనలో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది. జగనన్న ముద్దు.. బాబు అస్సలు వద్దు నినాదం కావాలని మంత్రి వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు.

**లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ ఫలాలు: మంత్రి ధర్మాన**

బడుగు, బలహీన వర్గాల ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మూడేళ్లలో సీఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ప్రతి లబ్ధిదారు ఇంటికి సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయి. మూడేళ్లలోనే 90 శాతంపైగా హామీలను సీఎం జగన్ నెరవేర్చారన్నారు. నాడు-నేడు ద్వారా గ్రామాల్లో పాఠశాలలను ఆధునికీకరిస్తున్నామన్నారు. సమాజంలో అంతరాలు తగ్గించేలా సీఎం జగన్ పరిపాలన చేస్తున్నారన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

**ప్రజల్లో నమ్మకం కోల్పోయి ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు: విడదల రజిని**

టీడీపీ హయాంలో బడుగు, బలహీన వర్గాలను నట్టేట ముంచారని ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ధ్వజమెత్తారు. బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల సంక్షేమం కోరుకునే నాయకుడు సీఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, సామాజిక విప్లవం నడుస్తోందన్నారు. ప్రజల్లో నమ్మకం కోల్పోయి చంద్రబాబు ఫ్రస్టేషన్‌లో ఉన్నారని విడదల రజిని ఎద్దేవా చేశారు.

**సామాజిక న్యాయం సీఎం జగన్‌తోనే సాధ్యం: ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి**

సామాజిక న్యాయం సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. బలహీన వర్గాలకు రాజకీయం అవకాశం కల్పించిన నాయకుడు సీఎం జగన్. ఆయన నాయకత్వాన్ని బలపర్చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

**వారిని వాడుకుని వదిలేసిన చరిత్ర చంద్రబాబుది: జోగి రమేష్**

బలహీన వర్గాలను వాడుకుని వదిలేసిన చరిత్ర చంద్రబాబుదని మంత్రి జోగి రమేష్ మండిపడ్డారు. ఎమ్మెల్యేగా గెలవలేని లోకేష్ కూడా అంతుచూస్తామంటున్నాడని ఎద్దేవా చేశారు. జగన్‌ను ఓడిస్తానంటున్న లోకేష్.. ముందు ఎమ్మెల్యేగా గెలవాలని హితవు పలికారు. బీసీలకు చంద్రబాబు ఏం చేశారో చెప్పాలని జోగి రమేష్ డిమాండ్ చేశారు. 80 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు కలిసి కట్టుగా ఉన్నారన్నారు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదన్నారు. పొత్తులు పెట్టుకున్నా, పొర్లు దండాలు పెట్టినా చంద్రబాబు ఓటమి ఖాయమన్నారు.

# "క్విట్ జగన్ - సేవ్ ఆంధ్రప్రదేశ్"

వాహనాలను అడ్డుకోవడమే కాదు.. కారు టైర్లలో గాలి తీశారు. తెదేపా వెంట ప్రజలు ఉన్నారు.. వైకాపా వెంట బస్సులు ఉన్నాయి. అదుపు తప్పితే పోలీసులనూ నియంత్రించే శక్తి తెలుగు సైన్యానికి ఉంది. ప్రజలకోసం పోరాడుతాం. కొండనైనా బద్దలు కొట్టే శక్తి తెలుగుదేశం శ్రేణులది. ఈరోజు జగన్‌కు నిద్రరాదు. బస్సు యాత్ర పెడితే నమ్ముతారనుకున్నారు. బాదుడే బాదుడుకు పోటీగా గడప గడపకు ప్రభుత్వం అని నిర్వహించారు. గడప గడపకు వెళ్తే మంత్రులను ప్రజలు నిలదీస్తున్నారు. వాళ్ల మీటింగ్‌లు వెల వెల.. మన మీటింగ్ కళ కళ'' అని ఎద్దేవా చేశారు.

**మూడేళ్లలో జగన్ దోచుకున్నది రూ.1.75లక్షల కోట్లు..**

''వైకాపా ప్రభుత్వం రూ.8లక్షల కోట్లు అప్పు చేసింది. సంక్షేమ పథకాల పేరిట రూ.లక్షల కోట్లు దోచుకున్నారు. నిజమైన సంక్షేమం అంటే తెదేపా పథకాలే. రూ.8లక్షల కోట్ల అప్పును జగన్ చెల్లిస్తారా? క్వార్టర్ బాటిల్ ధర రూ.9 ఉండేది. కానీ ఈ ప్రభుత్వం రూ.21 చేసింది. ఇందులో రూ.12 జగన్ జేబులోకి వెళ్తున్నాయి. ప్రతి క్వార్టర్‌పై జగన్ వాటా రూ.12. జంగారెడ్డిగూడెంలో 22 మంది కల్తీ సారాకు బలయ్యారు. ఏ మద్యం షాపులో కూడా బిల్లు ఇవ్వడం లేదు, ఆన్‌లైన్ పేమెంట్ లేదు. లిక్కర్ ద్వారా ఏటా జగన్ ఆదాయం రూ.5వేల కోట్లు. జగన్ మోహన్ రెడ్డీ... నీ అవినీతి సొమ్మును కక్కిస్తా. బద్వేలులో 8వేల ఎకరాలు కబ్జా చేశారు. బెదిరించి అన్ని పరిశ్రమలను వైకాపా నేతలు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి పంచుకు తింటున్నారు. గూగుల్ మ్యాప్‌లు ఉన్నాయి.. అవినీతిని వెలికి తీస్తాం. అన్యాక్రాంతమైన భూమిని ప్రజలకు ఇప్పించే బాధ్యత నాది. జగన్ రెడ్డి మూడేళ్ల పాలనలో రూ.1.75లక్షల కోట్లు దోచుకున్నారు'' అని చంద్రబాబు ఆరోపించారు.

**సోషల్ మీడియా ద్వారా వైకాపా అరాచకాలు ఎండగట్టాలి..**

''సోషల్ మీడియా ద్వారా వైకాపా అరాచకాలను ఎండగట్టాలి. మీడియాను కూడా వైకాపా నేతలు బెదిరిస్తున్నారు. సంస్కరణలు తీసుకొచ్చి అందరి చేతిలో సెల్‌ఫోన్ ఉండేలా చేశా. సెల్‌ఫోన్ అయుధంగా సామాజిక ఉద్యమం చేపట్టాలి. జగన్ ప్రభుత్వానికి ఉరేసి బంగాళాఖాతంలో కలపాలి. నేను ఐటీ ఉద్యోగాలు కల్పిస్తే.. జగన్ వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చారు. అందరికీ అమ్మ ఒడి ఇస్తానని చివరికి కండీషన్లు పెట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు న్యాయం చేస్తా. వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసే పార్టీ తెదేపా. కరోనా కంటే, రాష్ట్ర విభజన కంటే జగన్ విధానాల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం జరిగింది. ఆంక్షలు పెట్టి జగన్ మీడియా వాళ్లను బెదిరించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మీడియా వాళ్లకూ న్యాయం చేస్తా. 30లక్షల ఇళ్లు కట్టిస్తానని మూడేళ్లలో 3 ఇళ్లు కట్టారు. బాబాయిని చంపి గొడ్డలి పోటును గుండె పోటుగా నమ్మించిన వ్యక్తి రాజకీయాలకు అర్హుడా? కోడి కత్తి కేసు ఏమైంది?నీకు రోషం ఉంటే.. మీ బాబాయిని హత్య చేసిన వారిని అరెస్టు చేయాలి. రాజధానిగా అమరావతి ఉంటుందని ఎన్నికల ముందు జగన్ చెప్పారా? లేదా? వేల కోట్లు ఖర్చు చేసి అమరావతి నిర్మిస్తే.. దాన్ని నిర్వీర్యం చేశారు. అమరావతి పోవడం వల్ల రూ.3లక్షల కోట్ల సంపద ఆవిరైంది'' అని చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు.

**ప్రత్యేక హోదా ఏమైంది?**

''ఎన్నికల ముందు చెప్పిన ప్రత్యేక హోదా ఏమైంది? రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని హోదా కోసం పోరాడాం. 25 ఎంపీ సీట్లు గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతామని చెప్పి రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం వద్ద తాకట్టు పెట్టారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే ఈ రాష్ట్రం మన చేతుల్లో ఉండదు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు పోయాయి.. కొత్తవి వస్తాయని కూడా నమ్మకం లేదు. జగన్ ఆదాయం పెరుగుతోంది... ప్రజల ఆదాయం తగ్గుతోంది. సామాజిక న్యాయానికి గొడ్డలి పెట్టు వైకాపా. జిల్లాల విభజనపై సమీక్ష చేసి అందరికీ న్యాయం చేస్తాం. వైకాపా అరాచకాలపై యుద్ధం ప్రకటించాం. వీరోచితంగా పోరాడండి. తాటాకు చప్పుళ్లకు భయపడం. మీలాంటి వాళ్లను చాలా మందిని చూశాం. జగన్ లాంటి వాళ్లు రాష్ట్రానికి అరిష్టం. ఈ రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత 5కోట్ల ప్రజలపై ఉంది. గాడితప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత మనదే. ప్రజల్లోకి వెళ్లి వారిని చైతన్యపరిచి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ప్రజలకు అండగా నిలవాలి. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండి మిమ్మల్ని కాపాడుకుంటా'' అని పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# తెలుగు ప్రజల పౌరుషం నందమూరి తారక రామారావు

మాట్లాడారు.

''తెలుగు ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. పేదవారికి ఏం కావాలో తెలుసుకుని అందించిన మహా వ్యక్తి. మహానాడులో భాగంగా సాయంత్రం బహిరంగ సభలో జిల్లా సమస్యలు ప్రస్తావిస్తా. ఒంగోలులో అభివృద్ధి జరిగిందంటే దామచర్ల జనార్దన్ కృషే. మహానాడు సభకు ఎవరూ రాకుండా ఉండాలని బస్సులకు అనుమతి ఇవ్వలేదు. తప్పుడు రాజకీయాలను ప్రజలు ఆమోదించరని జగన్ తెలుసుకోవాలి. బహిరంగ సభకు రాకుండా అడ్డుకునేవాళ్లకు ఒక్కటే చెబుతున్నా. సాయంత్రం బహిరంగ సభకు ఎంతమంది వస్తారో చూడండి'' అని చంద్రబాబు అన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

## - రైవాడలో భారీగా అన్న సమారాధన



దేవరాపల్లి (విజయభాను న్యూస్) : స్వర్గీయ ఎన్టీ రామారావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రైవాడ టిడిపి నాయకులు అన్నారు. మండలంలోని రైవాడ గ్రామంలో శనివారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక టిడిపి గ్రామ శాఖ నాయకుల ఆధ్వర్యంలో మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న ఎన్ టి రామారావు విగ్రహానికి గజ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ నడిపిస్తున్న నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరుస్తామని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీకి ఓటు వేసి గెలిపిస్తామని శపథం చేశారు. మాడుగుల నియోజకవర్గంలో టీడీపీ అధిష్టానం ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తే వారికి అండగా నిలిచి వారి గెలుపు కోసం పని చేస్తామన్నారు. ఉత్సాహంగా జరిగిన ఈ శతజయంతి వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రామంలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. స్థానిక టిడిపి నాయకులతో పాటు మాడుగుల నియోజకవర్గం టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు అన్నసమారాధనకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పైలా యువసేన నాయకులు విస్సారపు వెంకటేష్, దుక్క సత్తిబాబు, వారాది మహాలక్ష్మి, కన్నబాబు, అప్పలనాయుడు, కృష్ణ, వార్డ్ మెంబర్ చల్లా శ్రీను, వారాది రమణ, వారిది అప్పారావు, సానబోయిన అప్పారావు, ఆబోతు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలోనే సామాజిక న్యాయం

## - సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన శిష్టకర్ణ కార్పొరేషన్ చైర్పర్సన్ అనూష పట్నాయక్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 17 మంది మంత్రులతో నిర్వహిస్తున్న సామాజిక న్యాయ భేరి కార్యక్రమంలో ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కంటిమహంతి అనూష పట్నాయక్ పాల్గొని ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వం లోనే అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని, ఎస్సీ ఎస్టీ బిసి వర్గాలకు పెద్ద పీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. అత్యధిక నామినేటెడ్ పదవులను బీసీ ఎస్టీ లతోపాటు మహిళలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెనక తామంతా అండగా ఉంటామని తెలిపారు. సామాజిక న్యాయ భేరీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, శిష్టకరణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తుల కోసం... పలు సేవా కార్యక్రమాలు..

## - విశాఖ ఎలక్ట్రికల్ డీలర్ల సంఘం, - మట్టపల్లి చలమయ్య చారిటబుల్ ట్రస్ట్ అన్నార్తులకు భోజనం అందజేత.. బాటసారులకు మజ్జిగ పంపిణీ..

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆకలితో అలమటించే అన్నార్తుల కోసం విశాఖ ఎలక్ట్రికల్ డీలర్ల సంఘం, విశాఖ అన్నదాత మట్టపల్లి చలమయ్య చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా వివేకానంద సంస్థ సహకారంతో..పలు సేవా కార్యక్రమాలు చేపట్టాయి. పట్టెడన్నం కోసం.. దీనంగా ఎదురుచూసే అభాగ్యుల కోసం డీలర్ సంఘం ప్రతినిధులు భోజనాలు అందజేశారు. దీంతోపాటు భానుడి భగభగల నుంచి బాటసారులు సేద తీరేందుకు, కాస్త వారికి ఉపశమనం కలిగించేందుకు పెద్ద ఎత్తున మజ్జిగ పంపిణీ చేశారు. విశాఖ ఎలక్ట్రికల్ డీలర్ల సంఘం, మట్టపల్లి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ప్రతీయేడు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయి.




# బాలలకు మెడిటేషన్ లో శిక్షణ



గాజువాక (విజయభాను న్యూస్ ): ప్రకాష్ నగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో శనివారం మెడిటేషన్ లో బాలలకు శిక్షణ ఇవ్వడం జరిగింది.

షగుఫ్తా ఆజ్మీ ఆధ్వర్యంలో ఈ మెడిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనివల్ల ఏకాగ్రత పెరిగిందని బాలలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం నాట్యంలో, కథలు రాయడం లో బాలలు నిమగ్నమయ్యారు. చిన్న చిన్న కవితలు కూడా రాశారు. కార్యక్రమాన్ని స్థానిక పెద్దలు, యువజన నాయకులు బాల, కిరణ్ తదితరులు పర్యవేక్షించారు.




# తారకరాముడుకి ఘన నివాళి

మధురవాడ (విజయభాను న్యూస్) : విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా సీఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి 6వ వార్డు అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ గారు ఆదేశాలతో విశాఖ పార్లమెంటరీ కమిటీ తెలుగుయువత కార్యదర్శి కె.వి.ఆర్ గురునాథ్ ఆధ్వ ర్యంలో జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురునాథ్ మాట్లాడుతూ తెలుగోడు ఆత్మ గౌరవం నినాదంతో అధికారంలోకి వచ్చి ప్రజలకు అండగా వున్నా మహా నేత అని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు కార్యదర్శి నాగేశ్వరరావు సన్యాసిరావు, పోతిన రఘు, పోతన ఉమా, సర్వ దేవుళ్ళు, రెడ్డి సత్యనారాయణ, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని పూలమాలలతో అలంకరించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

# పేదల వైద్యుడికి జన్మదిన శుభాకాంక్షలు

## వైసీపీ పట్టణ అధికార ప్రతినిధి "ఆళ్ల"



అనకాపల్లి (విజయభాను న్యూస్) : అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంఓ జగన్మోహన్ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అదికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు అన్నారు. శనివారం జగన్మోహన్ పుట్టిన రోజు సందర్భంగా శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ముందు ముందు పేదలకు మరిన్ని సేవలు అందించి, మంచి డాక్టర్‌గా గుర్తింపు పొందాలన్నారు. ఆసుపత్రి సిబ్బందిని వైద్యులను ఆర్ఎంవోగా సమన్వయ పరిచి అందిస్తున్న మెరుగైన సేవలు అందిస్తూ మరింత పేరు తెచ్చుకోవాలని సూచించారు.

# కేంబ్రిడ్జ్ పరీక్షలలో ఓక్రిడ్జ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : తగరపువలస దగ్గర ఉన్న ఓక్రిడ్జ్ పాఠశాల విద్యార్థులు కేంబ్రిడ్జ్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించారనీ ఓక్రిడ్జ్ పాఠశాల ప్రిన్సిపాల్ శైలా భమిడిపాటి తెలిపారు.కేంబ్రిడ్జ్ ఇటీవలే విడుదల చేసిన ఐజిసిఎస్ఇ ఫలితాలలో ఓక్రిడ్జ్ విద్యార్థులు. A*- A టాప్ గ్రేడ్ ను సొంతం చేసుకున్నారనీ తెలిపారు. ఈ ఏడాది కేంబ్రిడ్జ్ పరీక్షరాసిన 45,000 మందిలో ఓక్రిడ్జ్ విద్యార్థిని కైవల్య.కె ఎనిమిది సబ్జెక్టులలో ను ఏ గ్రేడు సాధించి టాప్ లోకి చేరుకుందనీ చెప్పారు. అంతేకాకుండా ఈ పరీక్షకు హాజరైన ఓక్రిడ్జ్ విద్యార్థులలో కొంతమంది ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ ఇన్ ఎడ్యుకేషన్ గౌరవంను పొందారనీ అన్నారు. ప్రపంచ సరాసరి కంటే ఎక్కువ స్కోర్ సాధించారనీ చెప్పారు. కరోనా మహమ్మారి కాలంలో సైతం పాఠశాల అందించిన ప్రోత్సాహం, ప్రేరణతోనే ఈ విశిష్ట ఫలితాలను సాధించామనీ విద్యార్థులు చెప్పడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అధ్భుత ఫలితాలు సాధనకు సహ కరించిన విద్యార్థులుకు ,ఉపాధ్యాయులుకు అభినందనలు తెలిపారు. అంతే కాకుండా మా పాఠశాల సిద్ధాంతాలపైన విశ్వాసం ఉంచి తమ పిల్లలభవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం కల్పించిన విద్యార్థుల తల్లితండ్రులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 14వార్డులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : శాఖలో వాడవాడలా స్వర్గీయ,దివంగత నేత ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు వైభవంగా జరిగాయి.వార్డు స్థాయిలో జరిగిన వేడుకల సందర్భంగా టిడిపి పార్టీ నేతలు పలు సేవా కార్యక్రమా లను నిర్వహించి ఎన్టీఆర్ పై అభిమానాన్ని చాటుకున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు జన్మదిన వేడుకల్లో బాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం, 14వ వార్డు పరిధిలో ఉన్న పాపా హెూమ్ లో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచనల మేరకూ ఉత్తర నియోజకవర్గ ఇంచార్జ్ విజయ్ బాబు ఆద్వర్యంలో వేడుకలను జరిపారు. తెలుగుదేశం పార్టీ నేత లక్ష్మీ భార్గవి దువ్వాడ, వార్డు అధ్యక్షుడు వసంతరావు, రాయిడు వెంకటరమణ చిన్నారులకు ఆహారాన్ని అందించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరిపారు...తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఘనత ఎన్టీరామారావు కే దక్కుతుందని లక్ష్మీ భార్గవి అన్నారు. బడుగు బలహీన బీసీల పార్టీగా గుర్తింపు తెలుగుదేశం పార్టీకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. వసంత రావు మాట్లాడుతూ..రాబోవు రోజుల్లో ఎన్టీ రామారావు ని స్ఫూర్తిగా తీసుకొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలనే ప్రధాన లక్ష్యంగా కార్యకర్తలు అందరూ కలిసి పని చేస్తామని తెలిపారు.

# భీమిలి,తగరపువలసలలో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



భీమునిపట్నం : జీ వి ఎం స భీమిలి, తగరపు వలస లలో దివంగత నేత ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు 2,3 వార్డుల కార్పోరేటర్లు గాడు చిన్నికుమారి లక్ష్మీ,గంటా అప్పలకొండ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా 2వ వార్డు కార్పోరేటర్ 1వార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు ఆధ్వర్యంలో తగరపువలస తాతా థియేటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజవీధి లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అనంతరం బ్యాంకు కాలనీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్టీరామారావు సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలోనూ కూడా మంచి పేరు తెచ్చుకున్నారనీ .ఎన్టీఆర్ ఆశయసాధన కోసం అందరూ కృషిచేయాలని చెప్పారు

## ఘనంగా పరవాడలో ఎన్ టిఆర్ జయంతి



పరవాడ : పరవాడ గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా అధ్యక్షతన స్వర్గీయ ఎన్టీఅర్ జన్మదిన వేడుకులు ఘనంగా జరిగాయి. నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం నకు మాజీ జెడ్పీటీసీ సభ్యులు పైల జగన్నాథ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు కలిసి పూలమాల వేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈసందర్భంగా అతిథిలు మాట్లా డుతూ ఎన్టీఅర్ చేసిన సేవలును కొనియాడారు. ఈ కార్య క్రమం లో అభ్యర్థిఅట్ట సన్యాసి అప్పారావు, పైలా సన్యాసి రావు పైల రామరావు,బొండా తాతారావు సారిపల్లి జోగి నాయుడు పైలా చిన అక్కు నాయుడు (తెలుగు యువత అధ్యక్షులు ) చింత కాయల అమర్ ( జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ )జనపాల రాము, పైలా రామచంద్ర రావు, పైల బుజ్జి, పైల సన్యాసి నాయుడు, సాలాపు రమణ, గొర్లి శ్రీనివాస్, తేలు చలపతి రావు, పెదిసెట్టి సత్యారావు , వాసి రెడ్డి ఈశ్వరరావు, చుక్కా వెంకట్రావు కార్య కర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావైట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

# పరిశ్రమల స్థాపనకు ఇదే మంచి తరుణం

- జగనన్న బడుగు వికాసం పథకాన్ని వినియోగించుకోవాలి
- ఫుడ్ ప్రాసెసింగ్, రైస్ మిల్లులు ఏర్పాటుకు ప్రాధాన్యం
- జిల్లా కలెక్టర్ సూర్య కుమారి



విజయనగరం(విజయభాను న్యూస్): పరిశ్రమల స్థాపన ఇప్పుడు సులభతరం అయ్యిందని, లాజిస్టిక్స్ అన్నీ వేగంగా జరుగుతున్నాయని, ఆసక్తి కలవారు పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే అన్ని విధాలా సహకారం అందించడం జరిగుతుందని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా స్థాయి పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలో రెండు జాతీయ రహదారుల త్వరలో పూర్తి కానున్నాయని, వీటి వలన జిల్లా నుండి విశాఖపట్నం పోర్ట్ కు, ఎయిర్పోర్ట్ కు దూరం తగ్గుతుందని అన్నారు.

అంతే కాకుండా రైల్వే లైన్ కూడా డబల్ అవుతోందని, ఈ నేపథ్యంలో జిల్లాలోని భూముల విలువ పెరిగే అవకాశం ఉందని, పరిశ్రమలు పెట్టడానికి ఇదే మంచి సమయమని తెలిపారు. పరిశ్రమల కు అవసరమగు భూమి ఉందని, స్వంత భూముల్లో ఏర్పాటు చేసుకునే వారికీ ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. నూతన విధానం పుష్ ప్రకారంగా మౌలిక వసతుల ఏర్పాటు, ట్రాన్స్పోర్ట్, వేర్ హౌసింగ్, కోల్డ్ స్టోరేజ్ చైన్, కంటైనర్ డిపో, ఫ్రీ ట్రేడ్ హౌసింగ్ జోన్స్ తదితర వసతులను అభివృద్ధి చేయడం జరిగుతుందన్నారు. జగనన్న బడుగు వికాసం పథకం క్రింద ఎస్.సి., ఎస్.టి కు చెందిన పారిశ్రామిక వేత్తలకు ముద్ర, పి.ఎం.ఈ.జి.పి, స్టాండప్ ఇండియా రుణాలు మంజూరు చేయడం జరుగితుందని తెలిపారు. స్టాండప్ ఇండియా నిబంధనల మేరకు ఎస్.సి., ఎస్.టి మహిళలకు పరిశ్రమల కోసం ప్రతి బాంక్ లో రుణాలు ఇవ్వవలసి ఉందని స్పష్టం చేశారు. మండల స్థాయి, సచివాలయం స్థాయి లో విస్తృత ప్రచారం గావించి గ్రామాల్లో ఎం.ఎస్.ఎం.ఈ ల ఏర్పాటుకు కృషి చేయాలని కలెక్టర్ ఎల్.డి.ఎం కు ఆదేశించారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్, రైస్ మిల్లులు ఏర్పాటుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా హాస్పిటాలిటీ రంగం లో కూడా డిమాండ్ ఎక్కువగా ఉందని, ఈ మూడు రంగాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో, యూనివర్సిటీలలో ఆయా యాజమాన్యాల సహకారం తో యువతకు అవగాహన కలిగించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ పాపా రావు, ఏపిఐఐసి జాయింట్ డైరెక్టర్ యతి రాజు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## జివిఎంసి కమిషనర్ ను కలిసిన ప్రకాశం తాత



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశను వృత్తి రీత్యా పర్యావరణ ఇంజినీరు, సామాజిక కార్యకర్త అయిన ప్రకాశం తాత శనివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నియంత్రణకు, ప్లాస్టిక్ రీసైక్లింగ్ కు అవసరమైన సూచనలు, సలహాలు అందించేందుకు కృషిచేస్తానని, పర్యావరణ ఇంజినీరుగా యు.ఎస్.ఎ.లో వ్యర్థ సాంకేతికను మార్పుతేవడంలో 60 సంవత్సరాలు అనుభవం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం మేము తలపెట్టే ప్లాస్టిక్ నిషేధం, నగరంలో పూర్తిగా నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై దృష్టి సారించామని సముద్రంలో కలుషితం అవుతున్న చెత్తను నిర్మూలించడానికి మీ వంతు సూచనలు, సలహాలు ఇవ్వాలని కమిషనర్ తెలిపారు.

# కవి సమయం

## భూతల స్వర్గం

వీడొక్కడు- వాడొక్కడు
అతనొక్కడు - ఆమొక్కటి
అల్లాడొక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కొక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకొక్కడు వాడే;
ఆ, భగవంతుడొక్కడే.
ఏదో పోటు పొడ్సినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడొక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మద్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడొక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంకొకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిపై;
ఆడే తోళ్లు బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిపై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడొక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు

# పంచాంగం

| | |
|---|---|
| మాసం :వైశాఖ; తిథి : చతుర్థశి ప.2.13; కృత్తిక పూర్తి; సా.వ.5.35ల 7.18 | ఆదివారం 29-05-2022 |

a **మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

# అయ్యప్ప చింతనతో...

# సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలి పోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమిటో తెలియని వాతావరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహా రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరిసమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ, ఇతర జంతుజాలంతో ఇతనికి ఎటువంటి ఆపదా కలుగకుండా రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్తగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

# కోనసీమ జిల్లాకు డాక్టర్ అంబేద్కర్ పేరు పెట్టడం సముచితం

**- స్వాగతించిన మేధావులు, ఆచార్యులు - ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ తీర్మానం**



సంఘీభావం తెలుపుతున్న ఆచార్యులు, మేధావులు

ఆంధ్రాయూనివర్శిటీ(విజయభాను న్యూస్) : కోనసీమ జిల్లాకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం సముచితమని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యులు, మేధావులు అన్నారు. శనివారం ఉదయం ఏయూలోని టిఎల్ఎన్ సభామందిరం వేదికగా 'కోనసీమ జిల్లాకి డాక్టర్ బి.ఆర్ అంబేదర్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం అన్ని వర్గాలకి హర్షదా యకం- ఆమోదయోగ్యం' అంశంపై మేధావుల చర్చగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ జర్నలిజం విభాగ ఆచార్యులు డాక్టర్ చల్లా రామక్రిష్ణ మాట్లాడుతూ ప్రతీ భారతీయుడి గౌరవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అటు వంటి ప్రపంచ మేధావికి ఎంత చేసినా తక్కువేనన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా పేరు పెట్టాలనే పభ్రుత్వ నిర్ణయం అమోఘమన్నారు. దేశ ప్రజలందరికీ పవిత్రగ్రంథంగా నిలచే రాజ్యాంగాన్ని ఇచ్చిన అంబేద్కర్‌కు మనం ఎంత చేసినా తక్కువేనన్నారు.

విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ జాతీయ నాయకులు సైతం ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలపై స్పందించాల్సి ఉందన్నారు. గూగుల్ జరిపిన సర్వేలో గ్రేటెస్ట్ ఇండియన్‌గా అంబేద్కర్ ను ప్రజలు ఎన్నుకున్నారన్నారని గుర్తుచేశారు. కొంతమంది పరిణితిలేని ఆలోచనలతో, చేసే చేష్టలను ప్రజలంతా జాగ్రత్తగా పరిశీలిస్తున్నారన్నారు. న్యాయ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతమైన వ్యక్తి అంబేద్కర్ అని, కొలంబియా వర్సిటీ గ్రంథాలయంలో అంబేద్కర్ కార్నర్ ఉందన్నారు. అంబేద్కర్‌ని గౌరవించడం మనల్ని మనం గౌరవించుకోవడమేనన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరామూర్తి మాట్లాడుతూ అమలాపురం సంఘటన చూస్తుంటే అంబేద్కర్‌పై సమగ్ర అవగాహన లేనివారు, ప్రభుత్వ నిర్ణయాన్ని చూసి ఓర్వలేని వారు చేసిన చర్యలుగా ఇవి దర్శనమిస్తున్నాయన్నారు. హంగేరీ దేశంలో అంబేద్కర్ సెంటర్ ఉందన్నారు. దేశంలో 20కిపైగా విశ్వవిద్యాలయాలకు అంబేద్కర్ పేరుపెట్టారన్నారు.అంతర్జాతీయ భాషల విభాగం డైరెక్టర్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి మాట్లాడుతూ మన దేశానికే గొప్పవ్యక్తిగా నిలచిన అంబేద్కర్‌ను మనం గౌరవించడం ఎంతో అవసరమన్నారు. కోనసీమ ప్రాంతం మరెందరో అంబేద్కర్‌లను తయారు చేసి దేశానికి అందించాలన్నారు. ఉత్తరాంధ్ర కాపు సంఘం అద్యక్షులు పి.రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ మంచిని కాంక్షించి, నవ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును కోనసీమకు పెట్టడం హర్షదాయకమన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు మాట్లాడుతూ ఏకాభిప్రాయంతో అంబేద్కర్ పేరుపెట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని కొందరు వ్యతిరేకించడం ఆస్తులను తగులబెట్టడం సరికాదన్నారు. క్రీడా విభాగాధిపతి డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ప్రగతి చోదకశక్తిగా నిలచే అంబేద్కర్ పేరును వ్యతిరేకిండం శోచనీయమన్నారు. అంబేద్కర్ పేరు పెడితే కోనసీమకు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుందన్నారు. విజెఎఫ్ అద్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేక దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తోందని, అటువంటి అంబేద్కర్ పేరును కోనసీమకు పెట్టడాన్ని వ్యతిరేకించడం విచారకరమన్నారు. క్రీడా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఆచార్యులు దిశానిర్దేశం చేసే దిశగా ఈ సమావేశం నిర్వహించడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, డీన్‌లు ఆచార్య ఎన్.సత్యనారాయణ, టి.షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, డాక్టర్ జి.రవికుమార్ పెద్దసంఖ్యలో ఆచార్యులు, పరిశోధకులు, నగరవాసులు, న్యాయవాదులు తదితరులు పాల్గొని తమ సంఘీభావం వ్యక్తం చేశారు.

## నేడు అనకాపల్లిలో జైభీమ్ సేన జిల్లా సమావేశం

దేవరాపల్లి (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా కేంద్రంలో జై భీమ్ సేన బడుగు బలహీనవర్గాల ఐక్యవేదిక జిల్లా కమిటీ సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కార్లి సాయి సుందరరావు, కాటపల్లి అప్పారావు తెలిపారు. ఈ సమావేశం ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గరలోని సిపిఎం భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుంది అన్నారు. అంతకు ముందు బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని జై భీమ్ సేన బడుగు బలహీన వర్గాల ఐక్య వేదిక కమిటీ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## 200 లీటర్ల సారా పులుపు ధ్వంసం



దేవరాపల్లి (విజయభాను న్యూస్) : మండలంలోని ఏ కొత్తపల్లి పంచాయతీ శివారులో నాటుసారా బట్టి పై స్థానిక ఎస్ఐ పి. సింహాచలం తన సిబ్బందితో మెరుపుదాడి చేసి 200 లీటర్ల నాటుసారా పులుపును ధ్వంసం చేసి లీటర్ సారాతో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. ఉదయం 11:00 గంటల సమయంలో దేవరా పల్లి ఎస్ఐకు వచ్చిన సమాచారం మేరకు ఎస్ ఐ సింహాచలం తమ సిబ్బంది రాము, నాయుడు,ప్రసాద్ ల సహకారంతో ఏ.కొత్తపల్లి పంచాయతీ శివారులో నాటు సారా బట్టీలపై దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 200 లీటర్ల నాటుసారా పులుపును ధ్వంసం చేయడం జరిగింది. ఒక ముద్దాయినీ పట్టుకొని వారి నుంచే లీటర్ నాటుసారాను స్వాధీనము చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## వెన్నలపాలెంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం వెన్నెలపాలెంలో గ్రామంలో ఘనంగా ఎన్టీఅర్ శతిజయంతి వేడుకులు అంగరంఘ వైభవంగా జరిగాయి, ఎన్టీఅర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లడుతూ పేద ప్రజలు గుండెల్లో స్వర్గీయ ఎన్టీఅర్ చెరగనీ ముద్రవేసుకున్నారు అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పైలా వరలక్ష్మి,గొంప మార్ నాయుడు,లోకి రెడ్డి అభి నాయుడు, బోజంకి అప్పలనాయుడు, బండారు వీర నాయుడు,బోజంకి గోపి,వాసిరెడ్డి ఈశ్వరరావు, లోకి రెడ్డి దామోదర్ నాయుడు, మాస వరపు అప్పలనాయుడు తథితర్లు పాల్గోన్నారు.

## టీడీపీ మహానాడులో పూడిమడక తమ్ముళ్లు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడుకు మత్స్యకార గ్రామమైన పూడిమడకనుండి టీడీపీ నాయకులు తరలివెళ్లారు . టీడీపీ సీనియర్ నాయకులు మేరుగు బాపునాయుడు కార్యకర్తలతో కలిసి మహానాడు సమావేశంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు విసిగిచెందారని అందువల్లే మహానాడు సమా వేశా నికి ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టియన్ టియుసి ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు , మేరుగు మహేష్ , యజ్జల రమణ, కొవిరి దుర్గారావు తదితరులు ఉన్నారు.

## మాకవరపాలెంలో విషాద ఛాయలు



అనకాపల్లి (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలంలో శుక్రవారం ముగ్గురు యువకులు చని పోవడం మాకవరపాలెం మండలంలో విషాద ఛాయలు మిగిలింది. శనివారం కూడా ఆయా కుటుంబాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. చనిపోయిన యువకులు ఇంటి వద్దకు స్థానికులు బారులు తీరి పరామర్శలు తల్లి దండ్రులను పరామ ర్శిస్తున్నారు. ఇప్పటికే గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు చనిపోగా మళ్ళీ ఈ ఏడాది ముగ్గురు యువకులు చనిపోవడంతో గ్రామంలో ప్రజలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## టూరిజం లో వచ్చే ఆదాయం లో పంచాయతీ కు నిధులు, లైసెన్స్ ఫీజు ఇవ్వాలి

**సోమెల రూతు సర్పంచ్ అనంతగిరి పంచాయతీ**



అనంతగిరి (విజయభాను న్యూస్) : టూరిజంలో వచ్చే ఆదాయం నుండి పంచాయతీలకు నిధులు లైసెన్స్ ఫీజు అనంతగిరి పంచాయతీకి కేటాయించాలని అనంతగిరి లో పర్యటించిన అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శ్రీ సుమీత్ కుమార్ గారికి అనంతగిరి సర్పంచ్ సోమెల రూతు, వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు అనంతగిరి సర్పంచ్ సోమేల. రూతు,టోకురు సర్పంచ్ కిల్లో. మోస్య,అనంతగిరి సిపిఎం నాయకులు సోమేల. నాగులు, జన్ని. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం వైకాపా తోనే సాధ్యం



ములగాడ (విజయభాను న్యూస్): అభివృద్ధి సంక్షేమం వైకాపా తోనే సాధ్యం అని జీవీఎంసీ 61వ వార్డ్ కార్పొరేటర్ కొణతాల సుధ పేర్కొన్నారు. జీవీఎంసీ 61వ వార్డ్ వెంకన్నపాలెం గ్రామంలో గ్రామ ప్రజల మంచినీటి సమస్య పరిష్కారము కొరకు పైలెట్ వాటర్ స్కీం కొరకు శనివారం భూమి పూజ కార్య క్రమాన్ని నిర్వహించారు. త్వరిత గతిన పూర్తి చేయాలనీ ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించినట్లు కార్పొరేటర్ సుధ తెలిపారు.గ్రామ ప్రజలందరి తరుపున కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ కు , మేయర్. గొలగాని హరి వెంకట కుమారికుమారి , పశ్చిమ నియోజక వైకాపా ఇంచార్జ్ డాక్టర్ మళ్ళ విజయ్ ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు వాసు, సోను, నూకరాజు, పారిశ్రామిక ప్రాంత వైకాపా ఇన్చార్జ్ దాడి సత్యనారాయణ, ఏ ఇ కనకరాజు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి రూ.1,00,116/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్): కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి కాకినాడ కు చెందిన వంగా.సూర్యనారాయణమ్మ రూ.1,00,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో విభాగం సూపరింటెండెంట్ ఐ.వి.రామారావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ఫిబ్రవరి 4వ తేదీన తన కుటుంబ సభ్యులు పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను సూపరింటెండెంట్ ఐ.వి.రామారావు అభినందించారు.

## అందరూ కాంగ్రెస్ సభ్యత్వం తీసుకొని కాంగ్రెస్ ను బరపలచాలి జిల్లా రిటర్నింగ్ అధికారి ఎర్రవల్లి జాఫర్



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం టోకురు పంచాయతీ బొరిబారివాలస లో జిల్లా రిటేర్కింగ్ అధికారి ఎర్రవల్లి జాఫర్ ఆధ్వర్యంలో డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమము పరిశీలించి ,కాంగ్రెస్ పార్టీబలోపేతం గురుంచి సమావేశం ఏర్పాటు చేసియున్నారు. గ్రామ స్తులు వారికి డి.ఆర్.ఓ గారికి ఘనస్వాగతం పాలియున్నారు.కొంతమంది వైసీపీ, టీడీపీ నాయకులను పార్టీలో కాండవా కప్పి జైనింగ్ చేసియున్నారు. పార్టీలో జైనింగ్ ఐనవారిలో నోగిలి ఆనందరావు,సొంతరి అప్పల నాయుడు, సిరాగం అప్పన్న, అప్పల స్వామి తదితరులు జైనింగ్ ఐ యున్నారు ఈ కార్యక్రమంలో ఆర్.జి.పి. ఆర్.యస్ నాయకులు నోగిలిచంద్రకళ, బురిదిదేవిడ్, కాంగ్రెస్ నాయకులు పాంగి శాంతిరవు,మజ్జి అప్పలరాజు,సిరాగం రామన,ఉల్లి నీలవేణి, రామమూర్తి వర్డ్ మెంబెర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పద్మసాయి ఆలయంలో 26 వ వార్షికోత్సవ వేడుకలు

మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి పీఎం పాలెం చివరి బస్టాప్ లో ఉన్న శ్రీ షిరిడి సాయి పద్మసాయి ఆలయ 26 వ వార్షికోత్సవం సందర్భంగా నేడు ఆలయం లో 1116 కలశాలతో మాహా కుంభాభిషేకం, అలాగే 108 కలశాలతో క్షీరాభిషేకం, మండపారాధన హొమం లాంటి ప్రత్యేక పూజలను నిర్వహించనున్నమని అదే విధంగా సాయంత్రం 6 గంటలనుండి శ్రీ లలితాదేవి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ తెలిపారు.

### కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా పెంచిన

# బియ్యం, పప్పులు, వంట నూనె, డీజిల్, పెట్రోలు, వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

### సీపీఎం కార్యదర్శి సిఆర్.రాజు, సిపిఐ నాయకులు జి.వామనమూర్తి ప్రభుత్వానికి డిమాండ్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా పెంచిన బియ్యం పప్పులు వంట నూనె డీజిల్ పెట్రోలు వంట గ్యాస్ ధరలు తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఇంటి పన్ను చెత్త పన్ను కరెంటు చార్జీలను రద్దు చేసి ప్రజలకు ఆహార భద్రత కల్పించాలని సిపిఎం అక్కయ పాలెం జోన్ కార్యదర్శి సి ఆర్ రాజు సిపిఐ నాయకులు జి వామనమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వాలు భారీగా పెంచిన నిత్యవసర వస్తువులు డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ప్రజలపై వేసేపన్నుల భారాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూరాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు ప్రజా ఆందోళన చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం ఉదయం పది గంటలకి తాటి చెట్ల పాలెం హైవే జంక్షన్ పెట్రోల్ బంక్ వద్ద సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం అక్కయ్యపాలెం జోన్ కార్యదర్శి ఆర్ పి రాజు సిపిఐ నాయకులు జి వామన మూర్తి మాట్లాడుతూ బిజెపి వైసిపి ప్రభుత్వాలు పోటీపడి పెంచుతున్న నిత్యవసర వస్తువుల ధరలు డీజిల్ పెట్రోల్ కరెంటు చార్జీలు ఇంటి పన్ను చెత్త పన్ను ఆయిల్ ధరల మీద వేసిన వ్యాట్ ఎక్సైజ్ డ్యూటీ పనులురద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజాగ్రహానికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదు హెచ్చరించారు ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు చట్టసభల్లో పెరిగిన ధరల నియంత్రణకు ఎందుకు చర్చించడం లేదు ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు ప్రజల ఓట్లతో ఎన్నికైనప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను గాలికి వదిలి సొంత వ్యాపారాలు వ్యాపకాలు చూసుకుంటున్నా ప్రజా ప్రతినిధులను ప్రజలు వీధిలో నిలదీయాలని పిలుపునిచ్చారు గడపగడపకు వైసిపి ప్రచారానికి వచ్చిన నాయకులను భారీగా పెంచినధరల నియంత్రణకు మీరు తీసుకున్న చర్యలు ఏంటో చెప్పాలని ప్రశ్నించండి నిలదీయండి పెంచిన ధరలు తగ్గించాలని ఎర్రజెండాలు జరుగుతున్న పోరాటాలు ఉద్యమాలను ప్రజలు బలపరచండి మహాధర్నాకు తరలిరండి విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మే 30 సోమవారం ఉదయం తొమ్మిది గంటల కి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని కోరారుప్రధాని నరేంద్ర మోడీ జగన్ మోహన్ రెడ్డి లు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలి బడా కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ పేద ప్రజల పై ఆర్థిక భారాల వేస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వాలు పెంచిన ధరల కువ్యతిరేకంగా ఎర్రజెండాలు జరుపుతున్న ప్రజా పోరాటాలు లో ప్రజలు పాల్గొని ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం నాయకులు కె ఎస్ కుమార్ ఆర్ ఎన్ మాధవి లీలావతి బి సత్యం రవి కృష్ణ విశ్రీను రమణ జి సత్యనారాయణ కె అప్పలరాజు జై గణేష్ కుమార్ భీంపల్లి రాము శంకర్ వెంకటస్వామి పి.కె గోవిందు తదితరులు పాల్గొన్నారు.


## ఆరోగ్యంపై అవగాహన




గాజువాక (విజయభాను న్యూస్ ): వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాతా-శిశు ఆరోగ్యం, పౌష్టికాహారం ఇతర ఆరోగ్య విషయాలపై జాతీయ సేవా పథక కార్యకర్తలు యూనిసెఫ్ సౌజన్యంతో పారిశ్రామిక ప్రాంతంలో ఇంటింటి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథక వాలంటీర్లు శనివారం ఈ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా వీరు రెండు వందల ఇళ్ళ ను సందర్శించి ఆరోగ్య అవగాహన కలిగించారు. వీరిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ. పి. ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయదేవి అభినందించారు.

# పుస్తకాలు రాయడంలో నాలెడ్జితో పాటు భాషపై పట్టు అవసరం

### - సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.ఎస్.ఎన్.రాజు




విశాఖపట్నం(విజయభాను న్యూస్): పుస్తకాలు రాయడం చాలా కష్టమైన పని అని, నాలెడ్జితో పాటు భాషపై పట్టు అవసరమని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి ఎస్ ఎన్ రాజు తెలిపారు. నగరంలోని పౌర గ్రంథాలయంలో శనివారం ఉదయం రైటర్స్ అకాడమీ నేతృత్వంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రొఫెసర్ బాబి వర్ధన్, డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, డాక్టర్ పద్మ మీనాక్షి, డాక్టర్ చల్లా రామకృష్ణ రాసిన 'ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ జర్నలిజం', 'జెండర్ అండ్ కమ్యూనికేషన్', 'పబ్లిక్ రిలేషన్స్ అండ్ అడ్వర్టయిజింగ్' పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పుస్తకావిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ దేశంలోని 70 విశ్వవిద్యాలయాల్లో, మూడు విదేశీ విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా ఇక్కడి రచయితల పుస్తకాలను బోధించడం విశాఖకు గర్వకారణమన్నారు. పుస్తకాలు రాసే వారికి మేధో జ్ఞానంతో పాటు పుస్తకాలను అందంగా తీర్చిదిద్దడానికి శారీరక శ్రమ ఉంటుందని తెలిపారు. ఏయూ జర్నలిజం విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ బాబి వర్ధన్ ఇప్పటివరకు 20 పుస్తకాలు వ్రాయడం, అవి వివిధ విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా బోధించడం గొప్ప విషయమన్నారు. రచయితలు రాసిన మూడు పుస్తకాలలో అనేక విషయాలపై చక్కగా వివరించారని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన పుస్తక రచయితలను అభినందించారు. నిర్మొహమాటంగా నిజాలను వెలుగులోకి తీసుకువచ్చే లీడర్ సంపాదకులు వి వి రమణమూర్తి, రైటర్స్ అకాడమీ నేతృత్వంలో అనేక విలువైన పుస్తకాలను ఆవిష్కరింపజేశారని ఆయన కొనియాడారు. పుస్తక రచయితలలో ఒకరైన ప్రొఫెసర్ బాబి వర్ధన్ మాట్లాడుతూ మనుధర్మం-మానవ ధర్మం మధ్య జరుగుతున్న సంఘర్షణలో మహిళలు అన్ని రంగాల్లో ప్రత్యేక స్థానం సంపాదించు కుంటున్నారన్నారు. స్త్రీ పురుషుల సమానత్వంపై చర్చ జరుగుతుందని, ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు స్వేచ్ఛ లేదన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లాలంటే అత్త, భర్త అనుమతి తప్పనిసరన్నారు. భర్త ఆదాయానికి లెక్కలు అడగరని, భార్య ఆదాయానికి లెక్కలు అడుగుతారని చెప్పారు. ఆనాడు రాముడు వనవాసానికి వెళ్ళినప్పుడు సీత, జూదంలో భార్యను ధర్మరాజు తాకట్టు పెట్టినప్పుడు వారంతా ప్రశ్నించి ఉంటే నేడు ఇలా ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో మహిళలు నెట్టుకు రావడం సాహసం అన్నారు. ఈ తరుణంలో రచయిత పద్మ మీనాక్షి జండర్ కమ్యూనికేషన్ పై పుస్తకములో చక్కని వివరణ ఇచ్చారన్నారు.

భాషపై పట్టు ఉండటం వల్ల పూర్వం రచయితలు, కవులు జర్నలిజంలో రాణించే వారని, పాత్రికేయులకు భాషపై పట్టు చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. అధ్యక్షత వహించిన రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వి వి రమణమూర్తి మాట్లాడుతూ దేశంలోని ఎన్నో విశ్వవిద్యాలయాల్లో రచయితల పుస్తకాలు పాఠ్యపుస్తకాలుగా ఉపయోగించడం విశాఖకు ఘన కీర్తి అన్నారు. రచయత పద్మ మీనాక్షి అంతర్జాతీయ స్థాయిలో గల బిబిసిలో పనిచేస్తూ అత్యుత్తమ స్థాయికి చేరుకోవడం అభినందనీయమన్నారు. జర్నలిజంలో ఆంగ్ల బాష ప్రాముఖ్యత, జెండర్ కమ్యూనికేషన్, పబ్లిక్ రిలేషన్స్ పై రచయితలు పుస్తకాలలో చక్కగా వివరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమానికి విచ్చేసిన వీసి జి ఎస్ ఎన్ రాజు, ప్రొఫెసర్ బాబి వర్ధన్, డాక్టర్ చల్లా రామకృష్ణ, రచయితలకు కృతజ్ఞతలు తెలిపారు. పుస్తక రచయితలు డాక్టర్ చల్లా కృష్ణ వీర్ అభిషేక్, డాక్టర్ పద్మ మీనాక్షి పుస్తకాల రచనలో తమ అనుభవాలను ఈ సందర్భంగా సభలో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రైటర్స్ అకాడమీ ప్రతినిధులు, పుస్తకప్రియులు, రచయితలు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్-5వ తేదీ నుండి ప్లాస్టిక్ నిషేధానికి నగర ప్రజలు సహకరించండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : పర్యావరణ హిత నగరంగా విశాఖను తీర్చిదిద్దడంలో నగర ప్రజలు తేది.05-06-2022 నుండి విశాఖ నగరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు పూర్తిగా స్వస్థి చెప్పాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. ఈ విషయమై ఆయన నివాసిత సంక్షేమ సంఘాలు (RWAs) తో నగరంలో ఫ్లెక్సీ బ్యానర్ ప్రింటింగ్ షాపుల యాజమాన్యంతో వేరువేరుగా తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ ముందుగా నివాసిత సంక్షేమ సంఘాలు ప్రతినిధులతో మాట్లాడుతూ, తేది.05-06-2022 నుండి విశాఖ నగరంలో పూర్తిగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధిస్తున్నామని, అప్పటివరకు ప్రజల అవగాహన కొరకు అన్ని విధాలుగా ప్రచార, ప్రసార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జూన్-5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అన్ని సచివాలయాల కార్యాలయాలలో ప్లాస్టిక్ నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్-5వ తేదీ తరువాత నుండి సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను అమ్మినవారిపై, వినియోగించిన వారిపై జరిమానాలు విధించబడునన్నారు. ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని, ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని, ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, పరిశ్రమల యాజమాన్యాలకు, వాణిజ్య, కార్పోరేటర్ల సంస్థలకు జివిఎంసి నుండి లేఖను పంపించడం జరిగిందని కమిషనర్ అన్నారు. జివిఎంసి అన్ని జోనల్ కార్యాలయాల పరిధిలో అధికారులు, ఉద్యోగులు, వార్డు కార్యాదర్శులు అన్ని వార్డులలో ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారన్నారు.

అనంతరం నివాసిత సంక్షేమ సంఘాలు ప్రతినిధులు ఉదయ్ షిర్నామే, డాక్టర్ కె.ఎస్.ఆర్. మూర్తి, సోహన్ హత్తంగడి తదితరులు మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమానికి నివాసిత సంక్షేమ సంఘాలు ఎప్పుడూ సహకరిస్తామన్నారు. ముఖ్యంగా వాటర్ బాటిల్స్, మిల్క్ సాచెట్స్ తదితర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులను ప్రవేశపెట్టే మార్గాలను చూపాలన్నారు. అన్ని కళ్యాణ మండపాలకు, సామాజిక కార్యక్రమాలు జరిపేవారికి, అవగాహన కల్పించాలన్నారు. అన్ని సినిమా థియేటర్లలో, ఎఫ్.ఎం. రేడియోలలో, సోషల్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ కు నివాసిత సంక్షేమ సంఘాలు ప్రతినిధులు సలహాలనందించారు. కమిషనర్ స్పందిస్తూ ఇప్పటికే ఎఫ్.ఎం. రేడియోల ద్వారా, సోషల్ మీడియా ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై ప్రచారం జరుగుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా త్వరలో పర్యావరణహిత పరమైన వస్తువులు ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఎకో-బజార్ల (Eco-Bazaars)ను ఏర్పాటు చేసేలా చర్యలు నిర్వహిస్తామని కమిషనర్ వారికి తెలిపారు. నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా తయారు చేయుటకు, ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలందరూ సహకరించేలా నివాసిత సంక్షేమ సంఘాలు ముందుకు రావాలని వారికి సూచించారు. అనంతరం నగరంలో గల ఫ్లెక్సీ బ్యానర్ ప్రింటర్స్ యజమానులతో నిర్వహించిన సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో ఎక్కడ చూసిన ఫ్లెక్సీ బ్యానర్లు కనిపిస్తున్నాయని, ఇవి పర్యావరణానికి చాల హాని కలిగిస్తున్నాయన్నారు. ఈ నెల బీచ్ లో నిర్వహించిన బీచ్ క్లీన్ కార్యక్రమంలో ఎక్కువగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లు, ఫ్లెక్సీ బ్యానర్ల వ్యర్థాలే ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ నెల కలక్టర్ వారి ఆదేశాల మేరకు, జోన్-5వ తేదీ నుండి నగరంలో ప్లాస్టిక్ నిషేధంపై నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇకపై ఫ్లెక్షి ప్రింటర్స్ వారందరూ ఫ్లెక్షి బ్యానర్లకు బదులుగా పర్యావరణ హితమైన క్లాత్ బ్యానర్లనే ప్రింట్ చేయాలని కమిషనర్ వారికి తెలిపారు. ఈ విషయమై మీ వద్దకు వచ్చే వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమానులు మాట్లాడుతూ క్లాత్ బ్యానర్ మెటీరియల్ విరివిగా అందుబాటులో లేనందున, ఈ విషయమై కొంత సమయాన్ని ఇవ్వవలసినదిగా కమిషనర్ ను కోరారు. పర్యావరణ హితంగా నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా తయారు చేయుటకు స్వచ్ఛందంగా మా ప్రింటర్స్ అసోషియేషన్ జివిఎంసి కి ఎప్పుడూ సహకరించేందుకు ముందుకు వస్తామని కమిషనర్ కు ప్రింటర్స్ యజమానులు తెలిపారు. ఈ సమీక్షలలో నివాసిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమానులు, అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి తదితరులు పాల్గన్నారు.

## రానున్నది టీడీపీ ప్రభుత్వం

### - మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు

### సబ్బవరంలో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



సబ్బవరం(విజయభాను న్యూస్) : ప్రపంచ దేశాలలో తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను చాటిచెప్పిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు అని మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు అన్నారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా సబ్బవరం మండల కేంద్రంలో ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మిడతాడ మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం తొమ్మిది నెలల్లో తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా ఎన్నికై చరిత్ర సృష్టించారన్నారు. నవరస నటనా సార్వభౌముడిగా, కళాకారుడిగా ప్రపంచ రికార్డుల్లో చరిత్రకెక్కారన్నారు .అలాంటి మహనీయుడు స్థాపించిన తెలుగుదేశం పార్టీని, పార్టీ ప్రతిష్ఠను కాపాడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంద న్నారు. రాబోయే 2024 లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం విజయం తథ్యమని జోస్యం పలికారు .అంతకుముందు సబ్బవరం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ డేడ్డము ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి నిరుపేదలకు అవసరమైన కిలో రెండు రూపాయల బియ్యం, జనతా వస్త్రాలు, పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుంది అన్నారు. అంతకుముందు మండల నలుమూలల నుంచి వచ్చిన తెలుగుదేశం శ్రేణులు, నేతలు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజక వర్గం టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు బోకం.

# సౌత్, నార్త్ రెండూ కలిస్తే అద్భుతాలే..



"ఇప్పుడు పాన్ ఇండియా సినిమా అని మాట్లాడుకుంటున్నాం. అయితే ఇంతకుముందు దక్షిణాది సినిమాలు హిందీలో అనువాదమై, టీవీల్లో వచ్చేవి. వాటిని ప్రేక్షకులు ఎంజాయ్ చేశారు. ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో విడుదల కావడంవల్ల థియేటర్లలో చూసి ఆనందిస్తున్నారు. ప్రస్తుతం ఒక సినిమా పలు భాషల్లో విడుదలవుతోంది కాబట్టి అందరూ చూసే వీలు ఉంటోంది. అందుకే ఇప్పుడు సినిమాకి భాష లేదు..

సినిమా అంటే ఎమోషన్" అన్నారు రకుల్ ప్రీత్ సింగ్. దక్షిణాది సినిమాలు ఇతర భాషల్లో అభినందనలు పొందడం గురించి రకుల్ ఈ విధంగా అన్నారు. సౌత్.. నార్త్ రెండూ కలిస్తే ఇంకా అద్భుతాలు చేయొచ్చని కూడా ఈ బ్యూటీ అన్నారు.

ఇదిలా ఉంటే.. స్టార్ హీరోయిన్లు కొందరు వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నారు. మరి.. మీ ఓటీటీ ఎంట్రీ ఎప్పుడు? అనే ప్రశ్న రకుల్ ముందుంచితే "ఎగ్జయిటింగ్ ప్రాజెక్ట్ వస్తే తప్పకుండా చేస్తా. ఓటీటీలో కూడా మంచి కంటెంట్ వస్తోంది" అన్నారు.

# ఎఫ్ - 3 కోసం రామ్‌చరణ్ పోస్ట్‌పోన్ !



హైదరాబాద్ : మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ 'ఆర్‌ఆర్‌ఆర్' మూవీతో సక్సెస్‌ను అందుకున్నాడు. ఆ తర్వాత విడుదలైన 'ఆచార్య' మూవీ కూడా హిట్ కొడుతుందని ఆశిస్తే.. ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద బోల్తాకొట్టింది. దీంతో రామ్‌చరణ్ భారీ ఫ్లాప్‌ను అందుకున్నాడు. దీంతో మెగా ఫ్యాన్స్ చాలా డిసప్పాయింట్ అయ్యారు. అందుకే మెగాఫ్యాన్స్ ప్రస్తుతం రామ్‌చరణ్ నటిస్తున్న చిత్ర అప్‌డేట్ కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించిన వార్త ఒకటి బయటకి వచ్చింది. ఇప్పటికే డైరెక్టర్ శంకర్ ఈ సినిమా ఫస్ట్‌లుక్ రెడీ చేశారని.. కొన్ని కారణాల వల్ల రిలీజ్ చేయడం ఆలస్యమైంది. అయితే ఫస్ట్‌లుక్ విడుదల చేయకపోవడానికి కారణం నిర్మాత దిల్‌రాజు అందుబాటులో లేకపోవడమే కారణమని తెలుస్తోంది. వరుణ్‌తేజ్ - వెంకటేష్ హీరోలుగా నటించిన ఎఫ్ -3 మూవీ ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా దిల్‌రాజు ఎఫ్ -3 ప్రమోషన్స్‌లో బిజీగా ఉంటున్నారు. ఈ సమయంలో చెర్రీ నటిస్తున్న ఆర్‌సి చిత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయడం ఎందుకని.. ప్రస్తుతానికి వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్ - 3 మూవీ విడుదలై.. హిట్ కొడుతుందని భావిస్తున్నారు. ఆ సక్సెస్ జోష్‌లోనే దిల్‌రాజు ఆర్‌సి మూవీ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు ఇప్పటివరకు టైటిల్ ఖరారు చేయలేదు. 'ఆర్‌సి' టైటిల్‌తోనే షూటింగ్ జరుగుతోంది. ఈ చిత్రానికి 'సర్కారోడు' అనే టైటిల్‌ను ఖరారు చేయాలని చిత్రయూనిట్ భావిస్తోంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్‌కి జోడీగా కియారా నటిస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

# ఇండియన్ 2పై అప్ డేట్ ఇచ్చిన కమల్ హాసన్



స్టార్ యాక్టర్ కమల్ హాసన్ ప్రస్తుతం లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్‌లో విక్రమ్ సినిమా చేస్తున్నాడు. జూన్ 3న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ స్పీడప్ చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కమల్ తన ప్రెస్టీజియస్ ప్రాజెక్టు ఇండియన్ 2 గురించి ఓ అప్ డేట్ ఇచ్చి..అభిమానులు, శంకర్ ఫాలోవర్స్ లో జోష్ నింపాడు. ఇండియన్ 2 త్వరలోనే సెట్స్ పైకి వెళ్తుంది. మేకర్స్ తో చర్చలు జరుగుతున్నాయి. సినిమా సాధ్యమైనంత త్వరగా సెట్స్‌పైకి వెళ్లబోతుందని స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ఈ అప్డేట్ తో ఫుల్ ఖుషీ అవుతున్నారు శంకర్, కమల్ ఫ్యాన్స్. కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, సిద్దార్థ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలపై త్వరలో క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. శంకర్-కమల్ కాంబోలో వచ్చిన భారతీయుడు బాక్సాఫీస్ ను షేక్ చేయడమే కాదు ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిపోయింది. ఈ క్రేజీ ప్రాజెక్టుకు సీక్వెల్‌గా వస్తున్న ఇండియన్ 2పై అంచనాలు మాత్రం భారీగానే ఉన్నాయి. యాక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న విక్రమ్ చిత్రంలో స్టార్ హీరోలు విజయ్ సేతుపతి, ఫహద్ ఫాసిల్, సూర్య కీ రోల్స్ చేస్తున్నారు.

# యంగ్ డైరెక్టర్‌ను పక్కనపెట్టిన మెగాస్టార్ చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి యంగ్ డైరెక్టర్‌ను పక్కన పెట్టారా..? ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇదే వార్త వచ్చి చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం చిరంజీవి హీరోగా కోలీవుడ్ డైరెక్టర్ మోహన్ రాజా దర్శకత్వంలో 'గాడ్ ఫాదర్' సినిమా చేస్తున్నారు. మలయాళ సూపర్ హిట్ 'లూసిఫర్' సినిమాకి తెలుగు రీమేక్‌గా రూపొందుతున్న ఇందులో సల్మాన్ ఖాన్ నయనతార సత్యదేవ్ దర్శకుడు పూరీ జగన్నాథ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని కొణిదెల ప్రొడక్షన్ కంపెనీ, సూపర్ గుడ్ ఫిలింస్ సంస్థలు కలిసి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. అలాగే, మెహర్ రమేశ్ దర్శకత్వంలో భోళా శంకర్ సినిమాను చేస్తున్నారు. తమన్నా హీరోయిన్‌గా, కీర్తి సురేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా సాగుతోంది. అలాగే, బాబి దర్శకత్వంలో మెగా 154 షూటింగ్ కూడా జరుగుతోంది. మాస్ మహారాజ రవితేజ ఇందులో మరో హీరోగా, శృతి హాసన్ చిరు సరసన హీరోయిన్‌గా కనిపించబోతున్నారు. ప్రస్తుతం మెగాస్టార్ హాలిడే ట్రిప్‌లో ఉన్నారు. ఆయన లేకుండా కూడా ఇతర తారాగణంపై చిత్రీకరణ జరుగుతోంది. అయితే, యువ దర్శకుడు వెంకీ కుడుముల కు చిరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రముఖ నిర్మాత డీవీవీ దానయ్య డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు ప్రకటించారు. కానీ, ఇప్పుడు వినిపిస్తున్న టాక్ ప్రకారం చిరు కొన్నాళ్ళు ఈ ప్రాజెక్ట్‌ను హెూల్డ్‌లో పెట్టారట. వెంకీ కుడుముల నరేట్ చేసిన స్క్రిప్ట్ వెర్షన్‌పై కాస్త అసంతృప్తిగా ఉన్నారట. మరి ఇది ఎంతవరకు నిజమోగానీ, తాత్కాలికంగా ఈ ప్రాజెక్ట్ ఆగినట్టే అంటున్నారు. చూడాలి దీనిపై మేకర్స్ క్లారిటీ ఎప్పుడు ఇస్తారో.

# 1న 'పక్కా కమర్షియల్' రెండో పాట



హీరో గోపీచంద్, దర్శకుడు మారుతి కలయికలో తెరకెక్కుతున్న కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'పక్కా కమర్షియల్'. యూవీ క్రియేషన్స్, గీతా ఆర్ట్స్ 2 బ్యానర్లపై సంయుక్తంగా నిర్మాణం జరుపుకుంటున్న ఈ సినిమాలో రాశీఖన్నా కథానాయికగా నటిస్తున్నారు. ఇందులో సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం జులై 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ క్రమంలో ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాలను చిత్రబృందం మొదలుపెట్టింది. అందులో భాగంగానే జూన్ 1న 'పక్కా కమర్షియల్' నుంచి రెండో పాటను విడుదల చేస్తున్నట్లు నిర్మాతలు ట్విట్టర్ వేదికగా తెలుపుతూ ఒక పోస్టర్‌ను పోస్ట్ చేశారు. ఈ చిత్రానికి జేక్స్ బిజారు సంగీతం అందిస్తున్నారు.

# సల్మాన్ విలన్‌గా జగపతిబాబు



సల్మాన్ ఖాన్ హీరోగా 'కభీ ఈద్ కభీ దివాలీ' సినిమా తెరకెక్కుతోంది. ఫ్యామిలీ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ సినిమా ఎక్కువ భాగం షూటింగ్ హైదరాబాద్‌లో జరగనుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో జగపతి బాబు సల్మాన్ విలన్‌గా కనిపించబోతున్నారని తెలుస్తోంది. ఫర్హాద్ సామ్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో వెంకటేష్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు.

# కోర్టులో చుక్కెదురు



చెక్ బౌన్స్ కేసులో జీవిత రాజశేఖర్ దంపతులకు కోర్టులో చుక్కెదురైంది. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో రాజశేఖర్ హీరోగా 2017 నవంబరులో గరుడవేగ చిత్రం వచ్చింది. అయితే, ఈ సినిమాకు సంబంధించిన చెక్ బౌన్స్ కేసులో టాలీవుడ్ సీనియర్ నటి, సినీ నిర్మాత జీవిత రాజశేఖర్ ఇటీవల తిరువళ్లూరులోని ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు హాజరయ్యారు. జ్యో స్టార్ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకుడు కోటేశ్వరరాజు అతని భార్య హేమ జీవిత రాజశేఖర్ దంపతులపై చీటింగ్ కేసు పెట్టిన సంగతి తెలిసిందే.

జీవిత రాజశేఖర్ 2017లో తమ వద్ద ఆస్తులను తాకట్టు పెట్టి గరుడ వేగ చిత్ర నిర్మాణం కోసం రూ.26 కోట్లు అప్పుగా తీసుకున్నారని కోటేశ్వరరాజు వెల్లడించారు. అయితే, తమవద్ద తాకట్టు పెట్టిన ఆస్తులతో అప్పులు తీర్చకుండా.. అదే ప్రాపర్టీని మరొకరికి అమ్మారని కోటేశ్వరరాజు ఆరోపించారు. అంతేకాదు, జీవిత రాజశేఖర్ తమకు ఇచ్చిన చెక్కులు కూడా వివిధ బ్యాంకుల్లో బౌన్స్ అయ్యాయని వివరించారు. ఇక జీవిత రాజశేఖర్‌ల మీద మరో చెక్ బౌన్స్ కేసు నగరి కోర్టులో పెండింగ్‌లో ఉంది.2021 డిసెంబర్‌లో తిరువళ్లూరు కోర్టులో దీనికి సంబంధించిన పిటిషన్ దాఖలయ్యిందని జ్యో స్టార్ ఎండీ హేమ వెల్లడించారు. "ఇప్పటికే మూడు విచారణలు పూర్తయ్యాయి.. అప్పుగా తీసుకున్న డబ్బులో 25% మాకు వెంటనే చెల్లించాలని జీవితకు కోర్టు సూచించింది" అని హేమ ఇంతకముందు తెలిపారు. అయితే, ఈ వ్యవహారానికి సంబంధించి రూ.13 కోట్ల చెక్‌బౌన్స్ కేసులో కోర్టు హాజరుకావాలని జీవితరాజశేఖర్ దంపతులను కోర్టు ఆదేశించింది. ఇప్పటికే పలు వాయిదాల్లో కోర్టుకు హాజరుకాలేదు. ఈ నేపథ్యంలోనే మే 30న కోర్టుకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. మరోవైపు శేఖర్ సినిమా కూడా ఇలాంటి వివాదం వల్లే రిలీజైన కొన్ని గంటల్లోనే ప్రదర్శనను నిలిపివేశారు. దీనికి సంబంధించి కూడా కోర్టులో కేసు నడుస్తోంది.

# హైదరాబాద్ షెడ్యూల్ పూర్తి



దళపతి విజయ్ కథానాయకుడిగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పీవీపీ పతాకాలపై దిల్ రాజు, శిరీష్, పరమ్ వి పొట్లూరి, పెరల్ వి పొట్లూరి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో ప్రధాన తారాగణం పాల్గొనగా 25రోజుల పాటు చిత్రీకరించిన భారీ షెడ్యూల్ పూర్తయిందని చిత్రబృందం పేర్కొంది. విజయ్ 66 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్నది. 2023 సంక్రాంతి కానుకగా ప్రేక్షకులముందుకు రానుంది. ప్రభు, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్, యోగిబాబు, సంగీత తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, సినిమాటోగ్రఫీ: కార్తీక్ పళని, సంభాషణలు, అడిషినల్ స్క్రీన్‌ప్లే: వివేక్, సహనిర్మాతలు: హర్షిత్‌రెడ్డి, హన్షిత, కథ, స్క్రీన్‌ప్లే: వంశీ పైడిపల్లి, హరి, అహిషోర్ సాల్మన్, దర్శకత్వం: వంశీ పైడిపల్లి.

# పవన్ కల్యాణ్ కోసం పక్కా అని ట్వీట్ చేసిన అడివిశేష్



టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్టు మేజర్ 26/11 ముంబై ఉగ్ర దాడిలో ప్రాణాలు విడిచిన మేజర్ సందీప్ ఉన్ని క్రిష్ణన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతుంది. శశి కిరణ్ టిక్కా డైరెక్ట్ చేస్తున్న ఈ క్రేజీ సినిమాను ప్రమోట్ చేయడంలో భాగంగా స్పెషల్ స్క్రీనింగ్ షోతో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు మేకర్స్. జూన్ 3న దేశవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో..పలు నగరాల్లో స్పెషల్ ప్రీమియర్స్ ప్లాన్ చేశారు. లేటెస్ట్‌గా ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చాడు అడివిశేష్. బాలీవుడ్ బ్యూటీ సయీ మంజ్రేకర్ కీ రోల్‌లో నటిస్తోంది. పవన్ కల్యాణ్ కోసం మేజర్ స్పెషల్ స్క్రీనింగ్ వేస్తారా..? అని ట్విటర్‌లో ప్రశ్నలు, రిక్వెస్ట్‌లు వచ్చాయి. దీనికి అడివిశేష్ స్పందిస్తూ..పవన్ కల్యాణ్ అభిమానుల కోరిక మేరకు ఆయనకు స్పెషల్ ప్రీమియర్ పక్కా అని ట్వీట్ చేసి..వారిలో జోష్ నింపాడు. సోనీ పిక్చర్స్ ఇండియా, జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్, ఏఎస్ మూవీస్ సంయుక్తంగా మేజర్ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.తెలుగు, హిందీ, మలయాళ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ డైరెక్టర్. కాగా శోభితా ధూళిపాల కీ రోల్ చేస్తోంది. మరి ఆ ప్రీమియర్ ఎప్పుడుండబోతుంది. పవన్ కల్యాణ్ ఎప్పుడు టైం ఇస్తాడనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

# విజయవాడ చేరుకున్న సామాజిక న్యాయ భేరి బస్సు యాత్ర



విజయవాడ (విజయభాను న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు వెనకబడిన కులాల కొరకు ఇప్పటివరకు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు సామాజిక న్యాయ భేరి బస్సు యాత్ర విజయవాడ చేరుకుందని విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం భోజన విరామ సమయానికి విజయవాడ చేరుకోవడంతో అక్కడ ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన విరామ సమయం సందర్భంగా రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు ఆదిమూలపు సురేష్ తో కలిసి మేయర్ భోజన కార్యక్రమం ముగించారు. అనంతరం నరసరావుపేటకు యాత్రను కొనసాగించారు.

# అందుకే బస్సు యాత్ర చేపట్టాం

## : మంత్రి సురేశ్



గన్నవరం: సామాజిక న్యాయభేరి పేరుతో మంత్రులు చేపట్టిన బస్సు యాత్ర కృష్ణా జిల్లా గన్నవరం చేరుకుంది. ఈ సందర్భంగా మంత్రి సురేశ్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను ఆర్థికంగా ఆదుకుంటు న్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యాత్ర చేపట్టినట్లు వివరించారు. సామాజిక న్యాయం అంటే స్థితిగతులు బాగుపడడమే అని చెప్పారు. వైకాపా ప్రభుత్వ పథకాలు చూసి ఓర్వలేకే తెదేపా ఆరోపణలు చేస్తోందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు.




వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామాజిక న్యాయభేరి పేరుతో చేపట్టిన బస్సు యాత్ర మూడవ రోజు పల్నాడు జిల్లా చిలకలూరిపేట లో ప్రవేశించగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని కి,ఇతర మంత్రులకు ఘన స్వాగతం పలికిన చిలకలూరిపేట నియోజకవర్గ వై.యస్.ఆర్.సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

# నానక్‌రాంగూడ అగ్నిప్రమాదం..

## 14మందిని కాపాడిన 'బాహుబలి' క్రేన్



హైదరాబాద్: హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో గ్రాండ్ స్పైసీ బావర్చి హోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో సహాయక చర్యలకు అధికారులు బ్రాంటో స్కైలిఫ్ట్ (brontoskylift)ను రంగంలోకి దించిన విషయం తెలిసిందే. సకాలంలో దీన్ని తీసుకురావడం వల్ల ప్రాణ నష్టం తప్పింది. భవనంలో దట్టమైన పొగలు కమ్ముకోవడంతో భయంతో టెర్రస్‌పై చిక్కుకున్న 14మందిని కాపాడటంలో ఈ స్కైలిఫ్ట్ కీలక పాత్ర పోషించింది. దీంతో ఈ స్కై లిఫ్ట్ క్రేన్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ భారీ క్రేన్(బాహుబలి క్రేన్)తో భవనం అద్దాలు పగలగొట్టడం, టెర్రస్‌పై చిక్కుకున్న వారిని కిందకు దించడం వంటివి చుట్టుపక్కల ఉన్నవారంతా ఎంతో ఆసక్తిగా గమనించారు. అయితే, ఈ బ్రాంటో స్కైలిఫ్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం గతంలోనే కొనుగోలు చేసింది. ప్రస్తుతం హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో ఎక్కడ చూసినా బహుళ అంతస్తుల (అద్దాల మేడలు) భవనాలు పెరగడంతో భవిష్యత్తులో ఎదురయ్యే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఫిన్‌లాండ్ నుంచి రెండు భారీ స్కైలిఫ్ట్‌లను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది.

# 3వ రోజు తాడేపల్లిగూడెం నుంచి సామాజిక న్యాయ భేరి బస్సు యాత్రలో పాల్గొన్న నగర మేయర్



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : 3వ రోజు తాడేపల్లిగూడెం నుంచి సామాజిక న్యాయ భేరీ బస్సు యాత్రలో పాల్గొన్న విశాఖ నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సామాజిక న్యాయ బేరి బస్సు యాత్రలో పాల్గొంటున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శుక్రవారం ఆమె తాడేపల్లిగూడెం బహిరంగ సభ అనంతరం వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మంత్రులు, వివిధ కార్పొరేషన్ల బిసి చైర్మన్లు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లు బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు తో కలిసి సామాజిక న్యాయ భేరి యాత్ర లో పాల్గొని బస్సు లో ప్రయాణించారు.

# టీటీడీ మార్కెటింగ్ గోడౌన్ లో ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆకస్మిక తనిఖీలు

- నాణ్యత లేని జీడిపప్పు సరఫరా చేసిన కంపెనీ టెండర్ రద్దు చేయాలని అధికారులకు ఆదేశాలు
- యాలకులు, నెయ్యి నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి




తిరుమల/తిరుపతి (విజయభాను న్యూస్): శ్రీవారి ప్రసాదాల తయారీ కోసం ఒక కంపెనీ సరఫరా చేస్తున్న జీడిపప్పు నాణ్యత లేనందువల్ల కాంట్రాక్టు వెంటనే రద్దు చేయాలని టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధికారులను ఆదేశించారు.

టీటీడీ మార్కెటింగ్ గోడౌన్ ను శనివారం మధ్యాహ్నం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రసాదాల తయారీకి ఉపయోగించేందుకు సిద్ధం చేసిన జీడిపప్పు ను స్వయంగా పరిశీలించారు. మూడు కంపెనీలు జీడిపప్పు సరఫరా చేస్తుండగా ఒక కంపెనీ సరఫరా చేసిన జీడిపప్పు లో దుమ్ము, విరిగిపోయినవీ చాలా ఎక్కువ శాతం ఉన్నట్లు గుర్తించారు. టీటీడీ షరతు కంటే ఎక్కువగానే దుమ్ము, విరిగిన జీడిపప్పు ఉన్నాయని అధికారులు ఛైర్మన్ కు వివరించారు. మిగిలిన రెండు కంపెనీలు సరఫరా చేసిన జీడిపప్పు టెండర్ నిబంధన మేరకు నాణ్యతగా ఉన్నట్లు గుర్తించారు. నాణ్యత సరిగాలేని జీడిపప్పు సరఫరా చేసిన సంస్థ కాంట్రాక్టు వెంటనే రద్దు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం యాలకులు మూట విప్పించి అవి స్పెసిఫికేషన్స్ మేరకు ఉన్నాయా లేదా అని అధికారులను అడిగారు. వాసన బాగా రావడం లేదని వీటిని ప్రభుత్వ పరీక్ష కేంద్రానికి పంపాలని ఛైర్మన్ ఆదేశించారు. ప్రసాదాల తయారీకి ఉపయోగించే ఆవు నెయ్యి డబ్బా తెరిపించి నెయ్యి వాసన చూశారు. నెయ్యి వాసన గొప్పగా లేదని అసహనం వ్యక్తం చేశారు.

అనంతరం శ్రీవారి సేవకులు జీడిపప్పు ను బద్దలుగా మార్చే సేవను ఛైర్మన్ చూశారు. జీడిపప్పు నాణ్యత ఎలా ఉందని, సేవ ఎన్ని రోజులు చేస్తారు, ఎక్కడి నుంచి సేవకు వచ్చారు అని శ్రీవారి సేవకులతో మాట్లాడారు.

స్వామివారి ప్రసాదాల తయారీకి ఉపయోగించేందుకు ఏటా రూ 500 కోట్లు ఖర్చు చేసి జీడిపప్పు, నెయ్యి, యాలకులు కొనుగోలు చేస్తున్నామని ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. వీటిలో నాణ్యత లోపిస్తోందని భక్తుల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ఆకస్మిక తనిఖీలు చేశానని ఆయన వివరించారు.

సరుకులు టీటీడీ ల్యాబ్ లో పరీక్షించడంతో పాటు, సెంట్రల్ ఫుడ్ అండ్ రీసెర్చ్ ల్యాబ్ కు కూడా పరీక్షల కోసం పంపాలని అధికారులను ఆదేశించినట్లు సుబ్బారెడ్డి చెప్పారు.



# బీచ్ రోడ్డును శుభ్రంగా ఉంచండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): శాఖపట్నం పేరు చెప్పితే అందమైన బీచ్ ముందుగా గుర్తుకు వస్తుందని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. శనివారం ఆయన ఆర్.కె. బీచ్ నుండి సబ్మేరియన్, వై.ఎం.సి.ఎ. వరకు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ అందాలు ప్రకృతి ప్రసాదమని సాగర తీరాన్ని కలుషితం కాకుండా కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. బీచ్ రోడ్డులోని ప్రతి వ్యాపారస్తులు జూన్-5వ తేదీ నుండి నిషేదిత ప్లాస్టిక్ ను ఉపయోగించరాదని తెలిపారు. సందర్శకులు కూడా వారు తినేసిన తినుబండారాలను అక్కడ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. జూన్-5వ తేదీ న ప్లాస్టిక్ నిషేధం బీచ్ రోడ్డు నుండి ప్రకటించడం జరుగుతుందని అందుకు స్థల పరిశీలన చేశారు. ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయంగా కాగితపు, వస్త్ర, నూలు సంచులను ఉపయోగించాలని అందుకు వ్యాపారస్తులు సిద్ధంగా ఉండాలనిల తెలిపారు. పర్యావరణ హిత పరమైన వస్తువులు లబించే ప్రాంతం ఏర్పాటుచేయుటకు స్థల పరిశీలన చేశారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, మూడవ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, నాలుగవ జోనల్ కమిషనర్ బి.వి.రమణ, ఏసీపీ వెంకటేశ్వర రావు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com